# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 14-2-2026 పేజీలు : 11


# పరకాలలో కాక రేపిన కాంగ్రెస్..


**13 కాంగ్రెస్, 6 బిఆర్ఎస్, 3 బీజేపీ**

**మున్సిపల్ చైర్మన్ గా పావుశెట్టి సునీల్ ఎన్నిక లాంచనమే..**




**పరకాల ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)** పరకాల పురపాలక సంఘం చైర్మన్గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడవ వార్డు కౌన్సిలర్ పావుశెట్టి సునీల్ కుమార్ ఎన్నిక లాంచనమైంది. శుక్రవారం జరిగిన కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపులో 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీకి 13, టిఆర్ఎస్ పార్టీకి 6, బిజెపి పార్టీ 3, వార్డులను కైవసం చేసుకున్నారు. వార్డుల వారీగా వివరాలు.. 1వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట స్వామి దుబాసి ,15 వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి విజయ్ కుమార్, 12వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఆకుల లావణ్య, 4వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి ఏకు దివ్య, 6వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి రాణి తుమ్మల, 9వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి బెజ్జంకి పూర్ణాచారి, 17 వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి సుభద్ర, 10వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి లావణ్య పసుల, 16వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి బండి శ్రీదర్, 19వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ కొయ్యడ, 7వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్ పావుశెట్టి, 5వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి గొడుగు రజిత, రెండో రౌండ్ లో 2వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి శ్యామల, 13వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి మాధవి లత, మూడవ రౌండ్ లో మూడో వాడు కాంగ్రెస్ అభ్యర్థి పోరండ్ల మౌనిక, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అల్లే దశరథం, 14వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పడిదల దీప్తి, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నల్లెల కుమార్, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుడెల్లి సాధన్ కుమార్, 20వ కాంగ్రెస్ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్, 18 వ వార్డు బిఆర్ఎస్ ..


**మిగతా 6లో...**





# జంతువుల లెక్క తేలనుంది

**వరంగల్** : జిల్లాలో ఈ నెల 19నుంచి 24వరకు జంతు గణనను అటవీ అధికారులు చేపట్టనున్నారు. ఈ లెక్కింపును ప్రతీ నాలుగేళ్లకోసారి లెక్కిస్తారు. జిల్లాలో జంతువులను లెక్కించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో ఆరురకాల విధానాలను అవలంభిస్తారు. కాలినడకదారులను, ప్రత్యక్ష, పరోక్ష, పాదముద్రలు, మలమూత్రాలు, గూడు, శబ్దాలు, చెట్లను గీకడం, నేలను దున్నడం, ట్రాన్సెక్టు లాంటి తదితర విధానాల ద్వారా జంతువులను లెక్కిస్తారు. సుమారు 15 కిలోమీటర్ల పరిధిని తీసుకొని రోజుకు ఐదు కిలో మీటర్ల చొప్పున తిరుగుతూ లెక్కిస్తారు. ఇందులో ముందుగా మాంసాహారం ఆతర్వాత శాఖాహార జంతువులను లెక్కిస్తారు. జనాభా లెక్కల మాదిరిగానే ప్రతీ నాలుగేళ్లకోసారి అటవీశాఖ జంతుగణనను చేపట్టి వాటి లెక్కలను తేల్చుతుంది. గతంలో 2022లో జంతుగణను చేపట్టిన అటవీశాఖ అధికారులు తిరిగి ఈ నెల 19నుంచి 24వరకు జిల్లాలో జంతుగణను చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా అటవీ శాఖ ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్-2026 చేపట్టనుంది. ఇందుకోసం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రేంజ్, సెక్షన్, బీట్స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ సైతం ఇచ్చారు. వన్యప్రాణుల గణన ఎలా చేయాలో నేర్పించారు. ఒకబీట్ పరిధిలో బీట్స్థాయి అధికారితో పాటు మరో ఇద్దరు కలిసి రోజుకు అయిదు కిలోమీటర్ల చొప్పున మూడు రోజుల్లో 15కిలోమీటర్లు పర్యటించి కెమెరాల ఆధారంగా పులుల పాదముద్రలు, పెంటికలు, తదితర ఆనవాళ్లను సేకరించనున్నారు. అటవీ శాఖ సిబ్బంది కొరత కారణంగా వలంటీర్లను సైతం తీసుకోనున్నారు. అటవీశాఖకు సహకరిస్తున్న ఎన్జీవోలను భాగస్వాములను చేయనున్నారు. అడవులు, చట్టాలపై అవగాహన కలిగి, నిబంధనలు పాటించే నిరుద్యోగ యువతను ఎంపిక చేయనున్నారు. ఆన్లైన్ ద్వారా అవకాశం కల్పించనున్నారు. ఎంపిక చేసిన సిబ్బందికి శిక్షణ అనంతరం ఈ నెల 19నుంచి చేపట్టనున్న గణనలో భాగస్వాములను చేయనున్నారు.

# వర్ధన్నపేట పుర పోరు రసవత్తరం

- కీలకంగా మారనున్న స్వతంత్ర అభ్యర్థి ఓటు, ఎక్స్ అఫీషియో ఓట్లు
- ఉత్కంఠ రేపుతున్న ప్రజల తీర్పు - చైర్మన్ పీఠం కై ఉత్కంఠ..



**వర్ధన్నపేట ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 12 వార్డులకు గాను శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలవడంతో అభ్యర్థులకు ఊహించని...


**మిగతా 6లో...**

# మాదకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

- నార్కోటిక్స్ డి.ఎస్.పి పి రమేష్ కుమార్ - అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్
- 36కిలోల 878 గ్రాముల గంజాయి పట్టివేత - ఒక మొబైల్ ఫోన్, యమహా మోటార్ సైకిల్ స్వాధీనం





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 36 కిలోల 878 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఘటన వరంగల్ నగరంలో చోటుచేసుకుంది. కేసు గురించి నార్కోటిక్స్ డిఎస్పి పి రమేష్ కుమార్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నము పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఒరిస్సా నుంచి కరీంనగర్ వైపు అక్రమంగా గంజాయి రవాణా జరుగుతుందని తెలిసిన మీదట ఎస్సై కే కుమారస్వామి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం ఖమ్మం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టడం జరిగింది. ఆ సమయంలో టీఎస్ 22 ఎఫ్7814 నెంబర్ గల యమహా మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు వరంగల్ మీదుగా కరీంనగర్ వెళ్తుండగా వారిని ఆపి తనిఖీ చేయక వారి వద్ద రెండు బ్యాగులలో గంజాయిని గుర్తించినట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితులు కరీంనగర్ జిల్లా ఎలబోతారం కు చెందిన బుచల ఆదిత్య (20) అలియాస్ ఇంద్ర, రేకుర్తి కి చెందిన గొల్లపల్లి నిఖిల్ (19) అలియాస్ చింటూ లుగా గుర్తించారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ. 18,43,900గా ఉంటుందని తెలిపారు. నిందితులు ఒడిస్సా రాష్ట్రం పసుపు లంక ప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి తెలంగాణలో విక్రయించడానికి తెస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో వీరికి సహకరించిన వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. నిందితులపై ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ముఖ్యంగా యువత గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల జోలికి వెళ్లి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు. ప్రజలు మాదక ద్రవ్యాల విక్రయం లేదా రవాణా గురించి ఏదైనా సమాచారం తెలిసిన సమీప పోలీస్ స్టేషన్లో లేదా నార్కోటిక్ పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 1 9 0 8 లేదా వాట్సాప్ నెంబర్ 8712671111 లో కూడా సమాచారం ఇవ్వొచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని మరియు వారికి తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేయబడునని తెలిపారు. ప్రజలందరి భాగస్వామ్యంతో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ నిర్మాణంలో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని తెలిపారు. కార్యక్రమంలో నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ మరియు ఎస్ఐ కుమారస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు విడుదల




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)** ములుగు మున్సిపల్ ఎన్నికల ఫలితాల కోసం ములుగు డిగ్రీ కళాశాలలో లెక్కింపు ప్రక్రియ జరిగింది. 1వ వార్డు ఎస్టీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలోత్ పద్మ విజయం సాధించారు. 2వ వార్డు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోగిల లక్ష్మీ విజయం సాధించారు. 3వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత యాసం విజయం సాధించారు. 4వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటోజు పావని విజయం సాధించారు. 5వ వార్డు ఎస్సీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగ్గిళ్ళ దివ్య విజయం సాధించారు. 6వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతనిప్పుల చంద్రకళ విజయం సాధించారు. 7వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బైకని సునీత విజయం సాధించారు. 8వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లెల స్వాతి విజయం సాధించారు. 9వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి గండ్రకోట వాణి విజయం సాధించారు. 10వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజ్జెల సుష్మిత విజయం సాధించారు. 11వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేశట్టి నవీన్ విజయం సాధించారు. 12వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు విజయం సాధించారు. 13వ వార్డు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిలువేరు సాంబయ్య విజయం సాధించారు. 14వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆసియా షాహిన్ విజయం సాధించారు. 15 వార్డు బిసి మహిళ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ విజయం సాధించారు. 16 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ విజయం సాధించారు. 17 వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భరత్ కుమార్ గోనెల విజయం సాధించారు. 18 వార్డు బిసి ఉమెన్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష విజయం సాధించారు. 19 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓం ప్రకాష్ విజయం సాధించారు 20 వార్డు ఎస్టీ జనరల్ రిజర్వేషన్ లో బిజెపి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ విజయం సాధించారు.

# విద్యతో పాటు స్వయం ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు జన శిక్షణ సంస్థ సహకారంతో నిర్వహించిన స్వయం ఉపాధి కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. జన శిక్షణ సంస్థ డైరెక్టర్ ఖాజా మొసుద్దీన్ సహకారంతో సూక్ష్మ మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా డాటా ఎంట్రీ ఆపరేటర్ స్కిల్ డెవలప్మెంట్ ట్రేయినింగ్ కోర్సును బి.జెడ్.సి ప్రథమ సంవత్సరం చదువుతున్న 25 మంది విద్యార్థినిలు పూర్తిచేసుకొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ డా. వి రాధిక విద్యార్థులకు సర్టిఫికేట్లను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు స్వయం ఉపాధి నైపుణ్యాలు కూడా ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు కోర్సు పూర్తి చేయడంలో కళాశాల కోర్సు డైరెక్టర్ డా. పీ వీణ, డా. పీ స్వప్న, బి జ్యోత్స్న ప్రోత్సహించారు. అనంతరం ఈ కార్యక్రమం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా. కోటేశ్వర్, ప్రోగ్రాం ఆఫీసర్లు భూక్య తిరుపతి, సుజిత్, రాజు లకు విద్యార్థినులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# రాజరాజేశ్వర స్వామికి వెండి అడ్డనామాల సమర్పణ



**నల్లబెల్లి, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండల కేంద్రంలోని కోరిన కోరికలు తీర్చే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దాతలు స్వామివారికి వెండి అడ్డనామాలను సమర్పించారు. నల్లబెల్లి మండల కేంద్రంలో గతంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ సీఈవోగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన సిరుప లింగమూర్తి ప్రమీల దంపతులు ఈ వెండి అడ్డనామాలను బహకరించారు. వారు దేవాలయ మూలవిరాట్ రాజరాజేశ్వర స్వామితో పాటు, మహాగణపతి, సుబ్రమణ్య స్వామి విగ్రహాలకు ఈ వెండి అడ్డనామాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ గందె శ్రీనివాస్ గుప్తా, కమిటీ సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మురికి మనోహర్ రావు, దేవాలయ పూజారి పెండోట మురళీ మోహనాచారి దాతల కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గందె వెంకటేశ్వర్లు, గోనెల నరహరి, సిరుప శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా నల్లబెల్లిలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంతో పాటు, గుండ్లపాడు రాజరాజేశ్వర స్వామి దేవాలయం, మేడపల్లి శివాలయానికి ఉదయం నుండే భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆదివారం జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి.

# ములుగు చైర్మన్‌గా నల్లెల స్వాతి భరత్..?

## - మంత్రి సీతక్క ఆశీస్సులు నల్లెల స్వాతి భరత్ వైపే..



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు మున్సిపల్ ఎన్నికలలో 20వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 12 వార్డు కౌన్సిలర్లు గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేకుండా మున్సిపల్ చైర్మన్ గిరి కాంగ్రెస్ కే దక్కింది.ములుగు మున్సిపల్ చైర్మన్ బిసి మహిళ రిజర్వేషన్ రావడం దివంగత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి జిల్లాకు, మంత్రి సీతక్కకు ఉన్న ప్రత్యేక అనుబంధంతో మొదటి నుండి చైర్మన్ గిరి నల్లెలకే దక్కుతుందని ఖాయంగా అనిపిస్తుంది. మున్సిపల్ ఎన్నికలలో మొదటి నుండి చైర్మన్ నల్లెల కుటుంబానికే ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ పీఠం కోసం బీసీలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎక్కువమంది మహిళా అభ్యర్థులతోనే పోటీలో దిగారు. అందులో కాంగ్రెస్ పార్టీలో బిసి వర్గం నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీలో నిలబడగా అందులో 8వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది.8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి నల్లెల స్వాతి భరత్,బిజెపి పార్టీ నుండి సిరికొండ సునీత బలరాం గట్టి పోటీ ఉన్నప్పటికీ నల్లెల స్వాతి భరత్ సునాయాసంగా విజయం సాధించడం జరిగింది. ఈ గెలుపు దివంగత నేత నల్లెల కుమారస్వామి ఋణం తీర్చుకునేందుకు ప్రజలు ఇచ్చిన గెలుపుగా ప్రకటించారు.దీంతో మంత్రి సీతక్క నల్లెల స్వాతి భరత్ కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.ఏదేమైనా మంత్రి సీతక్క ఆశీస్సులు నల్లెల స్వాతి భరత్ కే దక్కుతుందని, దాని కోసం రాజకీయ సమీకరణాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# నర్సంపేట మున్సిపాలిటీ పై ఎగరనున్న కాంగ్రెస్ జెండా



**నర్సంపేట ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**
నర్సంపేట మున్సిపాలిటీ 30 వార్డుల ఫలితాలు వెలువ డ్డాయి. ఈనెల 11వ తేదీన హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో ప్రధాన పార్టీలైన మూడు పార్టీలతోపాటు వామపక్ష పార్టీలు స్వతంత్ర అభ్యర్థులు నర్సంపేట మున్సిపాలిటీ బరిలో మొత్తం 120 మంది పోటీలో ఉండగా ఈనెల 11వ తారీఖున హోరాహోరీగా ఎన్నికలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ 10 టేబుల్ పై ఆరు రౌండ్ లో ఫలితాలను అధికారులు తెలిపారు. ఉత్కంఠ పోరులో 21 స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఆరు స్థానాలకే పరిమితమైన టిఆర్ఎస్ పార్టీ, బిజెపి ఒక స్థానం సిపిఎం ఒక స్థానం స్వతంత్రులు ఒక స్థానం కైవాసం చేసుకున్నారు. ఒకటో వార్డు కొత్తకొండ మేఘన కాంగ్రెస్, రెండవ వార్డ్ రెండవ కొంపెల్లి వీణ కాంగ్రెస్, మూడవ వార్డు ముత్తినేని వెంకన్న కాంగ్రెస్ నాలుగవ వార్డు బీరం భరత్ రెడ్డి కాంగ్రెస్, ఐదో వార్డు పొన్నాల మానిషా కాంగ్రెస్, ఆరో వార్డు పొన్నాల నరసింహారెడ్డి కాంగ్రెస్, ఏడవ వార్డు గంధం నరేందర్ కాంగ్రెస్, 8వ వార్డు దొంగల రజిత యాదవ్ ఇండిపెండెంట్, తొమ్మిదో వార్డు రాయిడి కీర్తి రెడ్డి టిఆర్ఎస్, పదో వార్డు హనంకొండ శ్రీధర్ సిపిఎం, 11వ వార్డు చీకటి స్వరూప కాంగ్రెస్, 12వ వార్డు ఇస్లావత్ రమా కాంగ్రెస్ 13వ వార్డు భూక్య మాత్య కాంగ్రెస్ 14వ వార్డు భూస శిరీష యాదవ్ టిఆర్ఎస్, 15వ వార్డు ఏపూరి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్, 16వ వార్డు బానోత్ నవీన్ టిఆర్ఎస్ 17వ వార్డు కాంగ్రెస్ ఆయుఖాన్ కాంగ్రెస్ 18 వ వార్డు దొమ్మట రమ్య టిఆర్ఎస్ 19వ వార్డు ఎలగంటి విజయకుమార్ కాంగ్రెస్, 20వ వార్డు శ్రీ రామోజీ రోజా రాణి కాంగ్రెస్, 21 వ వార్డు శివరాత్రి స్వామి టిఆర్ఎస్, 22వ వార్డు బాణాల ప్రసన్న కాంగ్రెస్, 23 వార్డు వేల్పుల శ్రీలత కాంగ్రెస్, 24వ వార్డు బత్తిని రాజేందర్ కాంగ్రెస్, 25 పెండం శ్రీ లక్ష్మీ కాంగ్రెస్, 26 మండల శ్రీదేవి టీఆర్ఎస్ 27వ వార్డు ములకల వినోద కాంగ్రెస్, 28వ వార్డు జూలూరి రోజా రాణి బిజెపి 29 వార్డ్ వేముల సంధ్య గౌడ్ కాంగ్రెస్, 30వ వార్డు మాదాసి రవి కాంగ్రెస్ గెలుపొందిన వారిలో ఉన్నారు.

# పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదించిన పులి దేవేందర్ ముదిరాజ్



**సంగెం,ఫిబ్రవరి13(ప్రజాజ్యోతి):**
మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన మెపా కమిటీ సభ్యులు నీరటి సతీష్ మౌనిక ముదిరాజ్ కూతురు సనా కు నూతన వస్త్ర,ఫల పుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం రోజున జరిగింది.ఈ కార్యక్రమానికి మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ)వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు లతో పాటు ముదిరాజ్ బంధువులు కుటుంబ సభ్యులు హాజరై సనా ముదిరాజ్ ను ఆశీర్వదించి,పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహుకరించారు.అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహూకరించడం ఆనవాయితీగా చేసుకోవాలని,ఈ సందర్భంగా సనా ను ఆశీర్వదించారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు నీరటి రాజులు సంయుక్తంగా మాట్లాడుతూ..ముదిరాజ్ ల ఆనందాలను,కష్టాలను పంచుకునే వేదికగా మెపా ఉంటుందని ఈ సందర్భంగా బంధువుల యోగ క్షేమాలని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు,మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్,నీరటి బాబు,బోయినీ రాజు,కొక్కు నరసింహస్వామి,పసుల అశోక్,ముత్యం లక్ష్మణ్,ఇప్ప నరసింహస్వామి,బోయినీ తిరుమలేష్,బోడ రంజిత్,ముత్యాల రాజేష్,ఐలయ్య,శంకర్,బోనాల రమేష్,తండా రాజు,కాంతి,భిక్షపతి,శివ,రజినీకాంత్ లతో పాటు కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై అక్షర సమరం

# చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి

### - రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ప్రజా సమస్యలపై నిరంతరం అక్షర సమరం చేస్తున్న పత్రిక ప్రజాజ్యోతి దినపత్రిక అని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రజాజ్యోతి -2026 నూతన డైరీని ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎనగందుల శంకర్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిజాయితీతో కూడిన జర్నలిజం ఎవరికి భయపడకుండా పనిచేసినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. పత్రికలు నిష్పక్షపాతంగా సమస్యలను బయటకు తీస్తే అవి పరిష్కారమై చాలా మందికి న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చుంచు రమేష్,చల్లగురుగుల రాజు, ఆలుగొండ రమేష్,సంగ రంజిత్, ఆవుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో గెలుపొందిన విజేతలు వీరే




**వర్ధన్నపేట, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**
వర్ధన్నపేట మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు 2026 ఎన్నికల ఫలితాల గెలుపొందిన అభ్యర్థులు ఒకటవ వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపారావు(కాంగ్రెస్), రెండో వార్డ్ కౌన్సిలర్ భానోత్ జ్యోతి(బిఆర్ఎస్), 3వ వార్డ్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు(బిఆర్ఎస్ ),నాలుగో వార్డ్ కౌన్సిలర్ సునావత్ కమిలి(కాంగ్రెస్), ఐదో వార్డ్ కౌన్సిలర్ నేతావత్ శేభారాణి(ఇండిపెండెంట్),ఆరోవార్డు కౌన్సిలర్ మాలోత్ దేవేందర్ (కాంగ్రెస్), ఏడవ వార్డ్ కౌన్సిలర్ తిరుపతి సురేష్ (బిఆర్ఎస్), ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పాలకుర్తి సారంగపాణి(కాంగ్రెస్), 9వ వార్డు కౌన్సిలర్ చిలువేరు రమ(బిఆర్ఎస్), పదవ వార్డ్ కౌన్సిలర్ తుమ్మల అరుణ(బిఆర్ఎస్), 11వ వార్డు కౌన్సిలర్ సిలువేరు కుమారస్వామి (బిఆర్ఎస్), 12వ వార్డు కౌన్సిలర్ తిరుపెల్లి వాణి (కాంగ్రెస్ ),లు గెలుపొందారు

# వర్ధన్నపేట మున్సిపాలిటీలో గెలుపొందిన బిఆర్ఎస్ సభ్యులు

**వర్ధన్నపేట, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి**



వర్ధన్నపేట మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలు 2026 ఎన్నికల్లో గెలుపొందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు అభ్యర్థులు. రెండో వార్డ్ కౌన్సిలర్ భానోత్ జ్యోతి, 3వ వార్డ్ కౌన్సిలర్ గుజ్జ వీర రాఘవరావు,ఏడవ వార్డ్ కౌన్సిలర్ తిరుపతి సురేష్, 9వ వార్డు కౌన్సిలర్ చిలువేరు రమ, పదవ వార్డ్ కౌన్సిలర్ తుమ్మల అరుణ, 11వ వార్డు కౌన్సిలర్ సిలువేరు కుమారస్వామి, లు గెలుపొందారు

# అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో ఆరు నుంచి పదవ తరగతి వరకు అడ్మిషన్ నోటిఫికేషన్



**చెన్నారావుపేట ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి)**

ప్రాథమిక పాఠశాలలు జల్లి మరియు అమీనాబాద్ కి వెళ్లి 6వ తరగతి ప్రవేశ పరీక్ష వివరాలు తెలియచేసిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో 2026--27 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 28-01-2026 నుండి ప్రారంభమైందని, పాఠశాల ప్రిన్సిపాల్ చిట్ల జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని విద్యార్థిని విద్యార్థులు అమీనాబాద్ మోడల్ స్కూల్ కి వచ్చి స్వయంగా మీరు పాఠశాలలోని అన్ని రకాల ల్యాబ్లను గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను లాంగ్వేజ్ ల్యాబ్ను మ్యాథమెటిక్స్ ల్యాబ్ను ఒకేషనల్ ల్యాబ్ లను సందర్శించి మీరు ఒక నిర్ణయం తీసుకోవచ్చు ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు వస్తున్నాయి ఆ ఫలితాల కూడా మీరు పాఠశాలకు వచ్చి తెలుసుకోవచ్చు అమీనాబాద్ మోడల్ స్కూల్ పిఎం శ్రీ మోడల్ స్కూల్ గా సెలెక్ట్ అయినందుకు గత సంవత్సరము నుండి బాలికలకు ప్రత్యేక కరాటే తరగతులు, యోగా తరగతులు మరియు సంగీత తరగతులు ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించి చెప్పించడం జరుగుతున్నది ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థుల అందరిని విహార యాత్రలకు కూడా తీసుకోవడం జరుగుతున్నది ఈ నోటిఫికేషన్ ద్వారా ఆరో తరగతిలో 100 సీట్లు,ఏడు నుంచి పదవ తరగతుల్లో మిగిలిన ఖాళీ సీట్లకు అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ: 28-02-2026 దరఖాస్తు రుసుము:ఎస్సీ, ఎస్టి , బిసి,ఈ డబుల్ ఎస్, పి డబుల్ డి అభ్యర్థులకు: ?125 రాజ అభ్యర్థులకు: ?200 ప్రవేశ పరీక్ష తేదీ: 19-04-2026 ఆన్‌లైన్ దరఖాస్తు లింక్: https://telanganams.cgg.gov.in/TGMSWEB20 ఈ లింక్ ద్వారా మొబైల్ ఫోన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే అమీనాబాద్ మోడల్ స్కూల్‌లో కూడా ఆన్‌లైన్ అప్లికేషన్ సౌకర్యం అందుబాటులో ఉందని ఆమె తెలిపారు.ఆంగ్ల మాధ్యమంలో అత్యుత్తమ సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్న మోడల్ స్కూల్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఒక వరంగా నిలుస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# ములుగు మున్సిపాలిటీలో ఇండిపెండెంట్‌గా ఉద్యమ కారుడి గెలుపు

## 64 ఓట్ల మెజారిటీతో 9వ వార్డులో గెలిచిన గండ్రకోట వాణి కుమార్ యాదవ్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ములుగు మున్సిపాలిటీలో జిల్లా సాధన ఉద్యమ కారుడికి ప్రజలు పట్టం కట్టారు.ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో స్వతంత్రఅభ్యర్థిగా 9వ వార్డు నుండి బరిలో నిలిచిన గండ్రకోట వాణి కుమార్? యాదవ్ లను ఓటర్లు సాదరంగా అక్కున చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 64 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వాణికుమార్? యాదవ్ తెలంగాణ,ములుగు జిల్లా సాధన ఉద్యమాల్లో ముందుండి పోరాడారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ ,బీజేపీ పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలువగా ఏడుగురిలో స్వతంత్ర అభ్యర్థి అయిన వాణి కుమార్ ను గెలిపించుకోవడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తం అవుతోంది. గత బీఆర్?ఎస్? పాలనలో 2016లో ప్రత్యేక జిల్లాలను ఏర్పాటు చేసిన సందర్భంలో ములుగుకు అన్యాయం జరుగగా జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రస్తుత రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి పోరాటాలు చేశారు. జర్నలిస్టుల పాదయాత్ర సైతం విజయవంతంగా పూర్తికాగా డిసెంబర్ 1, 2016న జిల్లా ఆత్మగౌరవ సభ జరుగగా కుమార్? సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. కాగా, ప్రస్తుత మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కుమార్? యాదవ్? తాను కొట్లాడి సమస్యలు పరిష్కరిస్తాననే హామీతో ముందుకు వెళ్లగా ప్రజలు స్వాగతించారు. కాగా, శుక్రవారం సాయంత్రం ములుగులోని 9వ వార్డు పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించి వార్డు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో స్థానికంగా అన్ని పార్టీల్లో హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం కప్ క్రీడల్లో శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

## రాష్ట్రస్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థు







**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి13**

సీఎం కప్ క్రీడల్లో ఎంపికైన శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు కనబరిచారు కబడ్డీ విభాగంలో గొర్రె నిహారిక ఎంపిక కాగా, వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రాజోజు హర్షిత్ గన్నెవేన చందు ఎంపికయ్యారు ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నాగబానబోయి రవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్ర స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కరస్పాండెంట్ పోతుగంటి శశిధరచారి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడల్లోనూ విద్యలోనూ సమాన ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కార్తీక్ రాజేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, జనరల్ అబ్జర్వర్



**వర్ధన్నపేట ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటరు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి మరియు జనరల్ అబ్జర్వర్ శివకుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి ప్రశాంతంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్లను పరిశీలించారు. వారితో పాటు మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్,వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట తాసిల్దార్ విజయ సాగర్ తదితరులు ఉన్నారు.

# ములుగు మున్సిపాలిటీలో ఇండిపెండెంట్‌గా పోరిక రాజు నాయక్ గెలుపు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



ములుగు మున్సిపాలిటీలో ఎలాంటి పార్టీ అండ లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో దిగి కాంగ్రెస్ పార్టీకి అటు బిఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు.దీంతో ఇండిపెండెంట్ 12వ వార్డు కౌన్సిలర్ గా ప్రజలు పట్టం కట్టారు.ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో స్వతంత్రఅభ్యర్థిగా 12వ వార్డు నుండి బరిలో నిలిచిన గండ్రకోట వాణి కుమార్ యాదవ్ లను ఓటర్లు సాదరంగా అక్కున చేర్చుకున్నారు.కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలువగా స్వతంత్ర అభ్యర్థి అయిన పోరిక రాజు నాయక్ ను గెలిపించు కోవడం పట్ల స్థానికుల నుండి హర్షం వ్యక్తం అవుతోంది.కాగా, శుక్రవారం సాయంత్రం ములుగు లోని 12వ వార్డు పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించి వార్డు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రమాదవశాత్తు లారీ బోల్తా డ్రైవర్ మృతి

**శాయంపేట ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :**



ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన మాందారి పేట గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన కొలగాని దేవేందర్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం గడిపేవాడు, రోజు మాదిరిగానే కాజిపేటకు కిరాయికి వెళ్లి తిరిగి గోవిందాపూర్ గ్రామ శివారులో బాలాజీ రోబో సాండ్ కి వెళుతున్న క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున మందారిపేట గ్రామ శివారులోని గుట్టల వద్దకి చేరుకోనేసరికి పొగ మంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని హటాత్తుగా చూసి తప్పించబోయి సడన్ బ్రేక్ వేయడంతో లారి అదుపు తప్పి బోల్తా పడగా, డ్రైవర్ లారి క్రింద పడి తీవ్ర గాయాలు కాగా, వెనకాల వస్తున్న బాలాజీ రోబో శాండ్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న నిమ్మల సంతోష్ మరియు జలిగపు నాగరాజులు చూసి వెంటనే 108 కు సమాచారం అందించగా వెంటనే అతడిని అబులేన్సు లో పరకాల లోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.చికిత్స పొందుతు చనిపోవడంతో సమచారం తెలుసుకున్న ఎస్సై పరమేశ్వర్ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి మృతుడి తల్లి కొలగని రమ నుండి దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టు మార్టం అనంతరం బంధువులకి మృతుదేహాన్ని మరియు కేసు రిజిస్టర్ చేసిన ఎఫ్ ఐ ఆర్ కాపీని అప్పగించినట్టు తెలిపారు.

# నగరంలో అగ్నిప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- నగరంలోని బడా భవనాలకు అగ్నిమాపక రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకునేలా నోటీసులు
- కమిషనర్ తో కలిసి పాల్గొని సమీక్షించిన మేయర్



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి):**
నగరంలో అగ్నిప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో డి ఆర్ ఎఫ్, ఇంజనీరింగ్ అధికారులతో అగ్ని మాపక నివారణ చర్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ చాహత్ జాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్ధవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ముందస్తుగా అగ్ని మాపక రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఫైర్ (మంటలు) వ్యాపించకుండా రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల హైదరాబాద్ మహ నగరంలో అగ్ని ప్రమాదాలు సంభవించిన దృష్ట్యా నగరంలో ఎలాంటి అగ్ని ప్రమాద సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. నగరంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లు, సెల్లార్ లు, ఆసుపత్రులు , కళాశాలలు, లాడ్జి లు, ఫంక్షన్ హాల్ లు, తదితర ప్రాంతాల్లో డి ఆర్ ఎఫ్ అధికారులు తనిఖీలు చేపట్టాలని, ముఖ్యంగా బడా భవనాల్లో ఉన్న సెల్లార్ లను కేవలం పార్కింగ్ కు మాత్రమే వినియోగించేలా చూడాలని ఇందుకోసం ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించి ఇలాంటి ప్రాంతాలలో ఫైర్ సేఫ్టీ రక్షణ పరికరాలు ఏర్పాటు చేసేలా సంబంధిత యజమానులకు నోటీసులు అందజేసి రక్షణ పరికరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించి నగరంలో ఎలాంటి అగ్నిప్రమాద ఘటనలు జరుగకుండా చూడాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఈ ఈ మాధవి లత, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, ఐ టి మేనేజర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి) :**
జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు సరళి శుక్రవారం విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. స్టేషన్ఘన్పూర్ 18 వార్డులకు, జనగామ మున్సిపాలిటీ లో 30 వార్డులకు జరిగిన ఎన్నికలు, కౌంటింగ్ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు కృషిచేసిన జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు బీఈడీ కాలేజ్ హైదరాబాదు రోడ్డు లో, స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజ్ నందు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పర్యవేక్షణలో కౌంటింగ్ సరళి పారదర్శంగా, నిష్పక్షపాతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించుటకు జనగామ మున్సిపాలిటీలో 30 టేబుల్స్, స్టేషన్ఘన్పూర్ లో 18 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ సూపర్వైజర్లను, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లను నియమించారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన పిదప గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ఎన్నికైనట్లు ధ్రువ పత్రాలను అందించారు. కౌంటింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసి, డిసిపి రాజమహేంద్ర నాయక్ ఇతర ఉన్నత పోలీసు అధికారులు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినందున బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# రికౌంటింగ్ చేయాలని రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి

### జాతీయ రహదారిపై ఆందోళనలతో భారీగా నిలిచిన వాహనాలు





**వర్ధన్నపేట, ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి.**
వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో 12వ వార్డుకు సంబంధించిన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందినట్లుగా మొదటగా ప్రకటించి, తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్లుగా అధికారులు ప్రకటించడంతో బి ఆర్ ఎస్ అభ్యర్థులు, ఏజెంట్లు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు.

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి 12వ వార్డు ఎన్నికల ఫలితాలను నిష్పక్షపాతంగా రికౌంటింగ్ నిర్వహించి ఎవరు విజేతలో తేల్చాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులుగా వ్యవహరిస్తూన్నారు అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థినిగెలుపుగా ప్రకటించి, తదనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించడంతో, బి ఆర్ ఎస్ అభ్యర్థులు రిటర్నింగ్ అధికారిని నిలదీసి రికౌంటింగ్ నిర్వహించాలని పట్టుబట్టడంతో అధికారులు చేతులు ఎత్తేసి సమధానం దాటవేసి ధోరణితో వ్యవహరిస్తుండడంతో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నాకు దిగి ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఇతర నాయకులనుఅరెస్ట్ చేసి రాయపర్తి పోలీస్ స్టేషన్కు తరలించారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఏజెంట్లు అభ్యర్థులు ఆందోళన నిర్వహిస్తూనే ఉన్నారు . కలెక్టర్ వచ్చి రికౌంటింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తూనే ఉన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి13**



రెండవ శనివారం రోజున 33/11కేవీ గణపురం చెల్పూర్ కొండాపూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమ్మతులు జరుగుతున్నాయి కావున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు

# కోటగుళ్ళకు రూ.80 వేలతో నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగు బహుకరణ



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి13**
ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ములుగు జిల్లా వెంకటాపురం మండలానికి చెందిన తౌటిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు ఆలయానికి నాగేంద్ర సహిత అర్ధనారీశ్వర తొడుగును రూ 80 వేలతో శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి స్వర్ణలత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మా నించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి అర్ధనారీశ్వర తొడుగును బహూకరించిన భాస్కర్ రెడ్డి, స్వర్ణలత దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో నగరంపల్లి మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి, బైరెడ్డి మహేందర్ రెడ్డి ,రమాదేవి, కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి శైలజ దంపతులు పాల్గొన్నారు.



# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

### తొలిసారి నిర్వహించనున్న ఉత్సవాలు

**ఖానాపురం/ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి)**



ఖానాపురం మండలం అశోక్ నగర్ లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ ప్రకటించింది. అశోక్ నగర్ బస్టాండ్ వద్ద ప్రతాపరుద్రుడి కాలంలో రూపొందించి,ప్రతిష్టించిన అత్యంత మహిమాన్విత శివలింగం వద్ద శ్రీ కోదండ రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొలిసారిగా అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణవేడుక నిర్వహించనున్నామని ప్రకటించారు. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరూ తరలివచ్చి చూసి తరించి, ఆది భగవానుడి కృపకు పాత్రులు అవ్వాలని, కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# వర్ధన్నపేట పుర పోరు రసవత్తరం

**కీలకంగా మారనున్న స్వతంత్ర అభ్యర్థి ఓటు, ఎక్స్ అఫీషియో ఓట్లు**

**ఉత్కంఠ రేపుతున్న ప్రజల తీర్పు**

**చైర్మన్ పీఠం కై ఉత్కంఠ..**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 13, ప్రజా జ్యోతి.**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎన్నికలలో 12 వార్డులకు గాను శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలవడంతో అభ్యర్థులకు ఊహించని రీతిలో ఫలితాలు దక్కాయి. అధికార పార్టీ 05 వార్డులు కైవసం చేసుకోగా, ప్రతిపక్ష పార్టీ 06 వార్డులు, కైవసం చేసుకున్నాయి. ఒకరు స్వతంత్ర అభ్యర్థిని గెలుపొందారు. ఇదిలా ఉండగా విజయం సాధించిన విజేతలను అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నాయకులు విజేతలను క్యాంప్ నకు తరలించారు. చైర్మన్ పీఠం కైవసంకై ప్రజా తీర్పు అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీకి ఫలితాలు వెలువెల్లడంతో చైర్మన్ రేసులో ఉన్న అభ్యర్థులు టెన్షన్లో మునిగిపోతున్నారు. అధికార పార్టీకి స్వతంత్ర అభ్యర్థి ఓటు మరియు ఎక్స్ అఫీషియల్ ఓట్లపై చైర్మన్ పీఠం కైవసం చేసుకోనుంది. మరి మున్సిపాలిటీకి చైర్మన్ జనరల్ అయ్యింది. అధికార పార్టీ చైర్మన్ కైవసం చేసుకుంటుందా, ప్రతిపక్ష పార్టీ చైర్మన్ పదవి కైవసం చేసుకుంటుందా వేచి చూడాలి.

**కీలకంగా స్వతంత్ర అభ్యర్థి ఓటు, ఎక్స్ అఫీషియో ఓట్లు**
వర్ధన్నపేట మున్సిపాలిటీలో చైర్మన్ కుర్చీ కోసం రాజకీయ సమరం ఉత్కంఠ భరితంగా మారింది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి ఓటు కీలకంగా మారింది. ఎక్స్ అఫీషియ ఓట్లు ఇరుపార్టీలకు కీలకంగా మారాయి. అధికార పార్టీకి ఎమ్మెల్యే,ఎంపీ ఎమ్మెల్సీ బలం ఉండగా వీరు ఓటు వినియోగించు కునే అవకాశం ఉంది.

# పరకాలలో కాక రేపిన కాంగ్రెస్..

## 13 కాంగ్రెస్, 6 బిఆర్ఎస్, 3 బీజేపీ

### మున్సిపల్ చైర్మన్ గా పావుశెట్టి సునీల్ ఎన్నిక లాంచనమే..






**పరకాల ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి)**
పరకాల పురపాలక సంఘం చైర్మన్గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏడవ వార్డు కౌన్సిలర్ పావుశెట్టి సునీల్ కుమార్ ఎన్నిక లాంచనమైంది. శుక్రవారం జరిగిన కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపులో 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీకి 13, టిఆర్ఎస్ పార్టీకి 6, బిజెపి పార్టీ 3, వార్డులను కైవసం చేసుకున్నారు. వార్డు ల వారీగా వివరాలు.. 1వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట స్వామి దుబాసి ,15 వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి విజయ్ కుమార్, 12వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి ఆకుల లావణ్య, 4వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి ఏకు దివ్య, 6వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి రాణి తుమ్మల, 9వ వార్డు గెలుపొందిన బిజెపి అభ్యర్థి బెజ్జంకి పూర్ణాచారి, 17 వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి సుభద్ర, 10వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి లావణ్య పసుల, 16వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి బండి శ్రీదర్, 19వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ కొయ్యడ, 7వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్ పావుశెట్టి, 5వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి గొడుగు రజిత, రెండో రౌండ్ లో 2వ వార్డు గెలుపొందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి శ్యామల, 13వ వార్డు గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి మాధవి లత, మూడవ రౌండ్ లో మూడో వాడు కాంగ్రెస్ అభ్యర్థి పోరండ్ల మౌనిక, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అల్లే దశరథం, 14వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పడిదల దీప్తి, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నల్లెల కుమార్, 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుడెల్లి సాధన్ కుమార్, 20వ కాంగ్రెస్ వార్డు అభ్యర్థి పాలకుర్తి శ్రీనివాస్, 18 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రేగూరి కరుణ, 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూదమల్ల రమేష్ గెలుపొందారు.

**ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం..**
మున్సిపాలిటీ ఎన్నికల్లో 17వ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శనగరపు రజిని నవీన్ లపై కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొచ్చు సుభద్ర సల్మాన్ కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో ఒక్క ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించింది.

**బిజెపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపు..**
మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన 9వ వార్డులో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి అభ్యర్థుల ఎన్నికల ఓట్ల లెక్కింపులో బిజెపి అభ్యర్థి పూర్ణాచారి 361 అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచి 22 వార్డులలో చరిత్ర సృష్టించారు.

# కాంగ్రెస్ కౌన్సిలర్లను క్యాంపుకు పంపిన ఎమ్మెల్యే రేవూరి..




**పరకాల, ఫిబ్రవరి 13, (ప్రజా జ్యోతి):**
మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడడంతో 13 మంది గెలుపొందిన కౌన్సిలర్లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డితో కలిసి క్యాంపుకు బయలుదేరారు. కౌన్సిలర్లు ఎవరు జారవిడకుండా ఎమ్మెల్యే ముందస్తు జాగ్రత్తగా వారిని ఇక్కడి నుండి తరలించినట్లు తెలుస్తుంది. మళ్ళీ 16న చైర్మన్ పదవి ఎన్నిక రోజు డైరెక్ట్ గా వస్తారని తెలుస్తుంది.

## కాంగ్రెస్ గెలుపు పై నాయకుల సంబరాలు



**శాయంపేట ఫిబ్రవరి 13 ప్రజా జ్యోతి :**
మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతమైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఇందుకుగాను శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు రంగులు చల్లుకొని, బాణసంచ కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీతో కూడిన ప్రజాపాలన ముందు ప్రతిపక్ష పార్టీల కుట్రలు తేటతెల్లమయ్యాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను మరియు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాలన మెచ్చిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా అహంకారం తగ్గించుకుని, మంచి సలహాలు ఇస్తూ అభివృద్ధికి కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారేపల్లి రవీందర్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి చిందం రవి నిమ్మల రమేష్ పోతు కృష్ణమూర్తి మస్కా కుమారస్వామి తిరుపతి ఎడ్ల సుధాకర్ రఫీ రాజకుమార్ శంకరాచారి వీరన్న మార్కండేయ వరదరాజు కట్టయ్య పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

**22 వార్డులతో స్పష్టమైన ఆధిక్యం చైర్మన్ పీఠం కైవసం**

**నందిగామలో ఘనంగా సంబరాలు మిఠాయిలు పంచి, టపాసులు కాల్చిన నాయకులు**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 13(ప్రజా జ్యోతి):**
వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ ఏకంగా 22 స్థానాలను కైవసం చేసుకుని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని స్పష్టమైన ఆధిక్యంతో దక్కించుకుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 5 స్థానాలకు పరిమితం కాగా, బీజేపీ, సీపీఐ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానంలో విజయం సాధించారు.నర్సంపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేసింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్, పార్టీ గ్రామ అధ్యక్షుడు జంగిలి మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలు అంబరాన్ని అంటాయి.గ్రామ కూడలి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలతో కార్యకర్తలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి శంకరయ్య, వార్డు మెంబర్లు గాజులపాటి రవి, ఇస్లావత్ శంకర్, మేడిపల్లి పద్మ ప్రభాకర్, దూదల రమేష్, వైనాల పవన్, గుగులోతు రఫీద్ నాయక్, ముహుర్తాల రామారావు, మేడిపల్లి సుధాకర్, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.